# ఎవడితోనని లేచిపోను?

[ దీపావళి జ్యోతి ప్రత్యేక సంచికలో శ్రీ అవసరాల రామకృష్ణారావుగారు "ఎవడితోనైనా లేచిపోరాదూ?" అనే కథను రాశారు. అది చదివి ఇన్‌స్పైర్ అయి అవే పాత్రలను తీసుకొని "ఎవడితోనని లేచిపోను?" అనే కథను సృష్టించాను. ఆ కథలో సావిత్రి జానకికి వుత్తరం రాస్తే ఈ కథలో ఆ ఉత్తరానికి జవాబుగా జానకి, సావిత్రికి రాస్తుంది. ]

---

నీ ఉత్తరం నాలో పెద్ద అలజడిని రేపింది. ఈ జీవితానికి ఏ దారి అంటూ లేదు. ఇలా రాలిపోవాల్సిందే. నిజం సావిత్రీ! ఎన్నిరోజుల తరబడి ఆలోచించినా ఈ పరిస్థితికి పరిష్కారమంటూ లేదు. "ఎక్కడికైనా లేచిపోరాదు" - అని రాశావు. ఎక్కడికని పోను? ఎవడితో లేచిపోను! నన్ను అర్థంచేసుకున్న వాడెవడని? నీవే సరిగా అర్థం చేసుకోలేకపోయావు...అయినా నడిసముద్రంలోకి చేరిన ఈ సంసారాన్ని ఉన్నట్టే వదలి నా దారి నన్ను చూసుకొమ్మని ఎలా అనగలిగావ్?!

నేను స్వార్థపరురాలనని రాశావు. ఇంటిల్లిపాదిని సోమరుల్లా తయారు చేశానని- ప్రతి వాక్యంనుండి మంచి మాట, జానకి స్వార్థత్యాగి అనే పొగడ్త, ఆడపిల్లయై వుండీ అంత బరువును స్వీకరిస్తూ ఆత్మార్పణ చేసుకుందనే మన్నన కావాలి నీకు - అని రాశావు. కాని నిజం చెప్తున్నాను సావిత్రీ! యివేవీ ఈ మనుష్యుల నుండి నేను ఆశించలేదు. ఆ నమ్మకం నాకు ఆనాడే ఎగిరిపోయింది, నాన్నకు యిచ్చిన మాటకు కట్టుబడి నన్ను నేను బలిచేసుకున్నాను. అన్నయ్యలా, అక్కయ్యలా నేనూ నా దారి చూసు

కుంటే చెల్లెలు, అమ్మ ఏమై వుండే వారు?

ఆ రోజు నా జీవితాన్ని త్యాగం చేసుకుంటున్నాననిగాని నీవు చెప్పిన యిన్ని విశాల కోసమే కోర్కెలను, శరీరాన్ని కృంగ దీసుకుంటున్నాననే భావనగాని నాలో ఏ మూలాలేవు. ఈ యింటి బాధ్యత వహించే కర్తను నేనేనని, నిస్సహాయ స్థితిలోవున్న కుటుంబాన్ని ఆదుకొనే ధర్మం నాదనే తెలుసు.

అయినా సావిత్రీ! మనుషులనుండి సానుభూతి ఆశించడం కూడా నేర మేనా? ఆ సానుభూతి పొంగిపోవటం కోసం, పదిమందిలో పేసుకోవటంకాదు. "మెంటల్"గా టార్చరయి పోతున్న నాకు, ఎదుటి వ్యక్తినుండి ఆశించే సానుభూతి ఓ రిలీఫ్ లాంటిది. తృప్తిగా ఆ ఒక్కక్షణమైనా శ్వాస పీల్చుకోవచ్చు.

ప్రతిసారీ నీకు రాస్తున్న ఉత్తరాల్లో నా గురించి, యింటి పరిస్థితుల గురించి ఎందుకు రాశాననుకున్నావు - ఎదుటి వ్యక్తికి తనలోని ఆవేదన చెప్పుకుంటే కొంతలో కొంతైనా తేలిక పడవచ్చని.... ఇవన్నీ ఎందుకు రాస్తున్నా నంటె, ఇంత చెప్పినా నన్ను నీవు సరిగా అర్థం చేసుకోలేక పోయావన్న బాధ కొద్దీ.

కూడని బాధ్యతలు నెత్తిన వేసు కున్నందువల్ల యింటిల్లిపాదిని బద్ధ కస్తుల్ని, సోమరిపోతుల్ని చేశానని రాశావు. అందుకు నేనేం చేయాలి? అక్కయ్య, అన్నయ్య వాళ్ళంత వాళ్ళే వచ్చి తమ పిల్లలను ఇక్కడ దింపిపోయారు. నేనెన్నిమంచిమాటలు చెప్పినా పిల్లలు వినరు. ప్రతిరోజూ యింటి పనులు చేసుకోవడమేకాక, పిల్లలను కూడా తయారుచేసి బడికి పంపేదాన్ని. కోప్పడితే పిల్లలు అంతకంచేసి బెదరించేవాళ్ళు. "మా అమ్మల దగ్గరికి వెళ్ళిపోతామని ఏడ్చే వాళ్ళు. ఇదంతా వింటూ, తెల్సివున్న అమ్మ కూడా ఒక్కనాడైనా పిల్లలను కోప్పడేదికాదు. తాను కోప్పడక పోయినా కోప్పడే నన్నయినా సమర్థిం చేదికాదు. పైగా పిల్లలను అలా కసురు కుంటావంటే, ఎంత నీ దగ్గరవున్నా వాళ్ళేం లేనివాళ్ళుకాదు అనేది పిల్లల ఎదుటే. ఇలా అనటంవల్ల కోప్పడక పోయినా నేనంటే ఆదరికమైన నిర్లక్ష్యం, కోపం పుట్టేవి. అందుకని వాళ్ళదారిన వాళ్ళను వదిలాను.

వాళ్ళు అలా బద్ధకస్తులా తయారవ టానికికారణం నేనే అని అనగలవా?

నేనో యంత్రంగా మారిపోయాను. స్కూలుకు వెళ్ళిరావటం, యింట్లో పని

**పింగళి రంగారావు**

చేయటానికే అలవాటు పడ్డాను. ఎంతైనా నేనూ మనిషినే - అప్పు డప్పుడు నాకూ సహనం నశించేది. అయినా ఏం చేయగలను ?

నీ ఉత్తరం చదివాక అన్నయ్యలా నేనూ నా దారి చూసుకుందామని పించింది. కాని అమ్మా, చిన్న తమ్ముడు ఏంగావాలి ? ఎక్కడికి వెళ్ళిపోతారు ? అన్నయ్య తన కొడుకుని యిక్కడ వుంచిపోయినట్లే, అమ్మను తమ్ముడిని తన దగ్గరికి తీసు కెళ్ళాడా ! అంతటి ఉదారగుణంవున్న అన్నయ్య కాదులే చెల్లెలి పెళ్ళి చేయటానికి ఇల్లును కుదువబెడుతుంటే, తన వాటా ఏమైనా వుందా - అని తేల్చుకోవటానికి వచ్చిన మహాను భావుడు !-! ! వాడిమీదనాకు ఏమాత్రం ఆశలేదు. పోనీ అమ్మా తమ్ముడిని గురించి నేనొక్కదాన్నే ఆలోచిం చాలా ? మిగతా వాళ్ళకులేని బాధ నా కెందుకు అని దులిపేసుకుందామను కుంటే - ఆచరణలో పెట్టలేక పోయాను ! దీన్నే నా సహజ బల హీనతని నీవంటే నేనేం చెప్ప గలను.

నాలో వో తిరుగుబాటు తత్వాన్ని కల్పించాలను కున్నావు. నా జీవితం మీద ఎంత సానుభూతి, బాధ వుం టేనో గాని అలారాయలేవు... ఏపనిచేస్తున్నా స్కూల్లో పాఠం చేస్తున్నా మనసూ, ఆలోచనలూ నీ ఉత్తరం మీదనే -

ఈ మధ్యనే మా యింటి ప్రక్క వాటాలోకి వో మెడికల్ స్టూడెంటు చేరాడు. చాలా విచిత్రమైన మనిషి, ఆ యింట్లో అతనొక్కడే వుండేవాడు. స్వయంగా వంటచేసుకొనేవాడు. ఇంటి వెనుక స్థలం అతనికి మాకు ఒక్కటే. మధ్య గోడకూడా లేదు. నూతి వద్ద ఇద్దరికీ ఒకేసారి అవసరం పడేది. అతనిపని అయి పోయేవరకు నేను ఓపిగ్గా నిల్చునే దాన్ని. ఒకోసారి అతను ముందే నూతిదగ్గరవున్నా నేను రాగానే జరిగి నా పని చేసుకొనే అవకాశం కల్పించే వాడు. మొదట్లో అతను తన పనేదో తాను చూసుకొని వెళ్ళిపోయేవాడు. కాని రాను రాను నావనిని చూస్తూ తన పనేదో మరిచిపోయేవాడు. కొన్ని సార్లు నేను గిన్నెలు తోముతుంటె అతను నీళ్ళుపోయడం జరిగింది. క్రమంగా అది చనువుగా మారింది.

మా యింట్లో ఏదైనా వస్తువు లేకుంటె అతనిదగ్గర అప్పుగా తేవటం కూడా అలవాటైంది. అతను కూడా మా యింట్లోకి చొరవగా వచ్చి ఏదో కాలక్షేపంకోసం కబుర్లు చెప్పేవాడు. అతడు పరాయివాడన్న ఆలోచనే లేదు.

చాలా రోజులవరకు నేను అతనితో ముభావంగా వుంటూ వచ్చాను. మా అమ్మతో కబుర్లలోకి దిగేవాడు. ఏవేవో జోకులు వేస్తూ నవ్వించేవాడు. నేను ఎన్నడూ అమ్మలా విరగబడి నవ్వేదాన్నికాదు. వినీ విననట్లేవుంటూ



నా పనేదో నేను చూసుకొనేదాన్ని. అమ్మ తోచనప్పుడల్లా మధూ, అని అతన్నిపిల్చి కబుర్లాడేది. చదువుకంటె ఎక్కువ యిష్టం అతనికి కబుర్లేమో అన్పించేది. ఎంతో రాత్రయ్యేవరకూ యింట్లోకి పోయేవాడుకాదు. మాతో పాటేకల్సి భోజనంకూడా చేసేవాడు.

మరీ అంత బింకంగా నేను కూర్చోవడం కష్టమై పోయింది. అంత చనువుగా ఇంట్లో తిరుగుతున్న వ్యక్తిని ఎంతకాలమని దూరంగా వుంచగలం? నేను రేపు స్కూల్లో చెప్పబోయే పాఠాన్ని, ఒక్కసారైనా చదువుకోనిచ్చేవాడుకాదు. చివరకు విసిగి అబ్బ ఏం గోల అని కసురుకుంటే, చిన్నపిల్లాడిలా లెంపలేసుకొని, టీచర్!

కోప్పడకండి, క్షమించండి-అని ముద్దుగా వెళ్ళిపోయేవాడు. పుస్తకం మీద దృష్టినిల్పికూడా అతను అమాయకంగా అన్నమాటలను నెమరువేసుకొని నవ్వుకునేదాన్ని "ఏం మధూ! ఒక్కరోజైనా నీవు చదివేట్లుగా అగుపడటంలేదు-" అని అంటె.

"నాకు రానివి మీరు చెప్తారన్న ధైర్యంకొద్ది"-అని అనేవాడు,

నానవ్వులో శ్రుతికల్పి నవ్వేవాడు. నేను స్కూలుకు వెళ్ళేవేళ, అతను కాలేజికి వెళ్ళేవేళ, దారి పొడుగునా ఏదో చెప్పేవాడు. అతను చెప్పే విషయాలన్నీ సినిమావే! నేనంతగా వినేదాన్నికాదు. ఊ కొట్టడమొక్కటే -

మధు స్వభావంఎలాంటిదో తెలుసుకోవాలని వుండేదికాదు. కాని అతి చనువుగా మాట్లాడుతూ, మధ్య మధ్య ఆదోరకంగా చూసేవాడు.

ఆ రోజు సాయంకాలం అమ్మ పిల్లలను తీసుకొని గుళ్ళోకి వెళ్ళింది. వాళ్ళు వచ్చేసరికి పని ముగించుకోవచ్చని పెందరాళే వంట ప్రయత్నంలోకి దిగాను.

"ఇంట్లో ఎవరూలేరా ?"

అంటూ మధు ప్రవేశించాడు.

నేను చెప్పాను.

నేను కూర్చోమని అనకుండానే మధు పీటవేసుకొని కూర్చున్నాడు.

"మీకు తోడుగా ఏదైనా పనిచేయమంటారా ?" అన్నాడు.

"ఏం చేస్తారు?" అన్నాను.

"నేను చెప్పాల్సిన అవసరం లేదన్నట్లే మధు ఉల్లిపాయకాడలు తరగడం మొదలెట్టాడు.

"అయ్యో మీరెందుకు చేస్తారు ?" అన్నాను.

"ఫర్వాలేదండి" అన్నాడు.

వంటింటిపని ముగించుకొని ఇద్దరం హాల్లోకి వచ్చాం.

మధు తాను చూసిన సినిమా కథ చెప్తున్నాడు.

"మీకు సినిమా టాపిక్ 'ఇంటరెస్టింగ్'గా వుండదా ?"

"నేను అంతగా చూడను."

"ఈ వయసులోనే మీరు సినిమాలు చూడరా!"

మధు కదో ఆశ్చర్యం.

మళ్ళీ నా వయసేమిటి, నేనేమిటి అన్న ఆలోచనలు.మధు మాట్లాదేది వినిపించటంలేదు. అందరిజీవితాలు సుఖంగానే వున్నాయిగాని, నా జీవితమేమౌతుంది? ఇలా వంటలక్కలా, ఉద్యోగంలో, ఇంటియజమానురాలుగా అప్పులుచేస్తూ, కష్టపడుతూ, సంపాదిస్తూ కూడా నా కోసమని చిల్లిగవ్వ కూడా ఖర్చుచేయకుండా నన్ను నేనెంతకాలం కొవ్వొత్తిలా కాల్చుకోవాలో....



"మీ పెండ్లి కాకుండానే మీ చెల్లెలి మధు సానుభూతితో అడుగు
పెండ్లి ఎలా అయిందండీ? మధు తున్నాడా:
ప్రశ్న. నేను చేసుకోబోయే పురుషుణ్ణే నా

చెల్లెలు చేసుకుంది. ఆనాడు నా చెల్లెలితో యెంతస్వార్ధం? నన్ను చూడడానికి వచ్చినప్పుడు అతనిమీద యెన్నో కలలు గన్నాను. నేను, అతను కల్సి సంపాదిస్తున్న డబ్బుతో ఈ సంసారాన్ని తేలిగ్గా యీదగలననుకున్నాను. కాని అతనితో అంతస్వార్ధమా - మీ ట్రాన్సఫర్ మా వూరికే చేయిస్తాను - మీరూ నేనూ కలిసి సంపాదిస్తున్న డబ్బుతో సుఖంగా వుండొచ్చు - అని ఎంత తేలిగ్గా అన్నాడు? నా కుటుంబం మీద అతనికి ధ్యాసేలేదు. అందుకే ఆ స్వార్ధపరుణ్ని చేసుకోవటానికి ఇష్టపడ్డాను కాదు. ఆ అవకాశాన్ని నా చెల్లెలు ఎంతగా ఉపయోగించుకుందని! నేను నా చెల్లెలిలా చేయగలిగానా? నేను నా చెల్లెలిలా ఓ దారి అంటూ చూసుకోగలిగానా!!

మధుతో నేను మాట్లాడుతున్నప్పుడలా కాలం యెంత తొందరగా గడిచిపోయేదో తెల్సేది కాదు. మనసుకు బాధ అనిపించి అదోరకంగా వున్నప్పుడల్లా మధు వచ్చి కొంతసేపట్లో మళ్ళీ యీ లోకంలోకి నన్ను రప్పించేవాడు. నేను ఏమాత్రమైనా యింట్లో మాటాడగలుగుతున్నానంటే, నవ్వగలుగుతున్నానంటే ఒక్క మధువల్లే!

నేను సుఖంగా వుండటం ఇష్టం లేనట్లో ఏమో, పిల్లలు పరీక్షఫీజు కట్టాలనో, చిన్నతమ్ముడు సినిమా చూడాలనో మారాం చేయడం ... ఇంట్లో వెచ్చాలన్నీ అయిపోవడం .... ఇలా బాధలు చుట్టుముట్టడం నెలనెలా రివాజైంది.

ఈసారి మధును అప్పుగా అడగటం ఇష్టమనిపించటం లేదు. మనిషి దృష్టిలో మరీ చులకనై పోతానేమోనన్న భయం?

ఎవరినీ అడక్కుండా ఎలా వుండగలం? నాతత్వం నీకు మొదట్నుంచీ తెల్సుగా సావిత్రీ? అందరితో అంతంతగా మాట్లాడితే ఈరోజులు గడవవు. మధును అవసరం వచ్చినపుడు మొగమాటం, సిగ్గులేకుండా డబ్బు అడగడం ఎలా అలవాటైందో—స్కూల్లో రామారావును అడగటం కూడా అలానే అలవాటు చేసుకున్నాను.

రామారావు - మధులా అతిచనువు తీసుకొని మాట్లాడేవాడుకాకపోయినా నేనంటే అదో రకమైన అభిమానం!

ఇచ్చేవాళ్ళున్నప్పుడు అప్పు పెరగకుండా వుంటుందా? దీనికి తోడుగా నా చెల్లెలుకూడ భర్తతో ఇంటికి వచ్చింది. వాళ్ళు వున్నన్ని రోజులు ఇల్లంతా హడావిడి. పని ఎంతకూ తెగేదికాదు. నేను చేస్తున్న పనిలో అమ్మ గాని, చెల్లెలుగాని, పిల్లలుగాని సహాయపడే వాళ్ళుకాదు. ప్రొద్దల్లా చేసిచేసి అలసి గదిలోకి చేరేసరికి టైమెంతయ్యేదో? రేవు చెప్పబోయే పాఠం గురించి ఆ రాత్రి కళ్ళు జలవతంగా తెరుచుకుంటూ, శరీరం స్వాధీనంలో లేకపోయినా చదివేదాన్ని. ఆరోజు వారం కూడా వచ్చింది. ఐనా విధిగా

యంత్రంలా బడికి వెళ్ళక తప్పలేదు. బడిలో రామారావు అన్నాడు - "అలా వున్నా రేమండీ" అని.

"బాగానే వున్నానే" అన్నాను లేని నవ్వు తెచ్చిపెట్టుకొంటూ.

"లేదు. అదోలా వున్నారు, సుస్తీగా వుందేమో - డాక్టరు వద్దకు వెళ్దాం రండి" అన్నాడు.

నేను వద్దన్నా వినకుండా రామారావు వినిపించుకోలేదు. ఇంటివాళ్ళలో లేని యీ ఆప్యాయత, ఆదరణ యీ రామారావులో యెందుకున్నాయి?

రామారావు నానుండి ఆశించేదేమిటి?

నేను రామారావునుండి యేం ఆశిస్తున్నాను?

ఏమాత్రం విసుగ్గావున్నా అతడు సహించేవాడు కాదు. అలా వున్నారేం అని వెంటనే అడిగేవాడు.

రామారావుకోసమై నేను నవ్వడం అలవాటు చేసుకున్నాను.

ఒక్కరోజు రామారావు స్కూలుకి రాకపోయినా మళ్ళీ నా మనసు నా గురించి, నా బాధలగురించి జ్ఞాపకం చేసేది అందును వక్షానికి రెండు రోజు లయినా స్కూలుకు శెలవు పెట్టేవాడు. ఇంట్లో పిల్లలకి జ్వరం వచ్చిందనో. భార్యకు తలనొప్పనో చెప్పేవాడు.

రామారావుకూ నాకూ తేడా లేదని పించి ది. స్కూలువదలి అంతా వెళ్ళిపోయినా ఆ గ్రౌండులో మే మిద్దరమే కూర్చొని వాళ్ళకళ్ళ జీవితాల గురించి వాళ్ళం చెప్పుకొనేవాళ్ళం. కుటుంబంలో తనకు శాంతిలేదని, యెండులోనైనా దూకి చావా లనుకుంటున్నానని రామారావంటే ఆతనిలో బ్రద్దలౌతున్న అగ్నిపర్వతాలను నాలో చూసుకొనే దాన్ని.

ఈ జీవితంమీద విసుగుపుట్టినప్పుడల్లా స్త్రీనై యెందుకు జన్మించానా అనుకొనేదాన్ని. కాని పురుషుడైన రామారావును చూస్తున్నప్పుడు మాత్రం యే చెట్టునైె పడివున్నా బాగుణ్నని పించేది.

నా పరిస్థితులన్నీ విని బాధపడి ఈ విషవలయంనుండి తప్పుకొని ఎక్కడికైనా లేచిపోరాదూ? సుఖపడరాదా? అని నీవు వ్రాసిన వుత్తరం....

పెళ్ళిచేసుకోకుండా యిలా యెంత కాలం సుఖాన్ని దూరం చేసుకుంటావని రామారావు అడగటం....

ఈవయసులోనే మీరిలా ఐపోయారెందుకని — మధు ప్రశ్నించటం నాలో ఘర్షణను రేపింది. నన్ను బ్రతుకనీయకుండా చావనీయకుండా నన్ను నేను వ్యర్థకంగా చూసుకొనే స్థితికి తీసుకెళ్ళాయి.

అవును. నేనూ సుఖపడాలి. నేను యెవరికోసం ఈ త్యాగం చేస్తూన్నట్టు. ఈ ఇంట్లో యెవరిదారి వారిదే అలాంటప్పుడు నా దారి నేనెందుకు చూసుకోకూడదు? నాకు కోర్కెలు లేవా? నాకు మనసు లేదా? నేనూ అందరిలా జీవిం

చొద్దా? నా జీవితానికీ ముద్దూ ముచ్చట అంటూ వుండొద్దా? — అన్నయ్య, అక్కయ్య, చెల్లెలు వీళ్ళంతా సుఖ పడటంలేదా? నిజంగా వీళ్ళ అన్నట్టే త్యాగానికి బలి అయ్యానా?....

ఇక నిద్రకూడ పోయింది. ఇంట్లో అందరూ నిద్రపోతున్నారు. కంటినిండా నిద్రపోనిది నే నొక్కదాన్నే. మధు గదిలో లైటింకా వెల్గుతూనే వున్నది. ఇప్పటికే రెండుసార్లు మంచినీళ్ళకని గదిలోకి వచ్చాడు. మధు నిద్ర పోలే దెందుకు? మధుకి కూడా నాలాటి ఆలోచనలేనా?

"మధూ" అంటూ అతని గదిలోకి ప్రవేశించాను మొదటిసారిగా. ఉలిక్కి పడ్డాడు.

నాలో తిరుగుబాటు. నేనూ - నాపరిస్థితులు అన్న ధోరణిలో లేను. అందరితో సుఖపడాలన్న దొక్కటే తెల్సు.

"రండి....రండి" అంటూ కుర్చీ వేశాడు.

నేను కుర్చీలో కూర్చోలేదు. నేరుగా మంచంమీదనే కూర్చున్నాను. మధు చూపు ఎప్పటిలా వుంది. ఈ రోజు నా చూపులోనే భేదం—

"ఇలా వచ్చారు?"

"రావాలనే"

మధు కూర్చున్నాడు. మధుకు నా మీద సానుభూతి వుంటుందా? నన్ను స్వీకరిస్తాడా? నా జీవితాన్ని మారుస్తాడా!

"మధూ, నీచనువు, మాటలతీరుతో ధైర్యంచేసి నీగది కొచ్చాను. నే చెప్పేది విను. ఇంతకాలం ఈ యింటి కోసం నాదంటూ వొకటి ఏర్పరచుకో లేకపోయాను. వానకూ ఎండకూ తడిసి ఆరిపోయే రాయిలా బ్రతికాను. ఇప్పుడు...."

మధు పెదవులమీద నవ్వు.

---

కొడుకు : (తండ్రితో) మీరు పుట్టిం దెక్కడ?

తండ్రి : "న్యూయార్క్" లో

కొడుకు : "మమ్మీ" పుట్టిందెక్కడ?

తండ్రి : "లాస్ ఏంజిల్స్" లో

కొడుకు : నేను?

తండ్రి : "అల్బూకర్క్" లో

కొడుకు : మనం ముగ్గురూ ఎలా కలిసాం. ఆశ్చర్యంగా ఉందే!

"ఇలా యిక బ్రతకలేను. నేను బొమ్మనుకాను. నాలో కోర్కెలు లేక పోలేదు. నిజం చెప్పు మధూ! నామీద నీకు సానుభూతి వుందా?"

"ఇష్టం వుంది" అన్నాడు మధు.

"నన్ను పెళ్ళిచేసుకొనే ధైర్యం వుందా?"

"పెళ్ళా?"

"మరేం___"

మధు ముఖంలో కళలేదు.

"ఇన్ని రోజుల నీ చనువు....నీ మాటలు . నాకోసం కాదా?"

"మీకోసమే! కాని పెళ్ళంటూ మనకు జరగదు.

ఉలిక్కి పడ్డాను. నన్ను చూసుకుని అసహ్యపడ్డాను. మధు చెప్పుతున్నది మనసు కెక్కడం లేదు. వేల డబ్బు కోసం మెడిసిన్ చదువుతున్నాడట.

ఈ మనిషిలోని కోర్కెను చూసి జాలిపడాలో నాలోని బలహీనతను చూసుకుని ఏడ్వాలో

"తలిదండ్రులకు భయపడే వాడి వైతే ఇద్దరం లేచిపోదాం" అన్నాను.

మధులో చలనం లేదు.

చలనం లేనట్లే నేను తిరిగి నాగది చేరాను,

ఆ రాత్రంతా అలాగే వుండిపోయాను. కొన్ని రోజులపాటు మనిషిని కోలుకోలేకపోయాను. జీవితంలో సుఖపడతానన్న నమ్మకం పోయింది. ఐనా సిగ్గుపడలేదు, ఆరోజు నన్ను చేసుకుంటానన్న చెల్లెలు భర్తకూ, మధుకు తేడా లేదనిపించింది.

...నీ వన్నట్లే పెళ్ళి చేసుకున్న వాళ్ళంతా సుఖపడటంలేదన్న మాటలు చెవుల్లో ఎప్పటికీ మ్రోగుతున్నాయి. రామారావు పదేపదే పలకరించేవాడు.




స్టాకిస్టు : సిటీ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్, రాంగోపాల్‌వీధి, విజయవాడ-1

ఆ సంధ్యవేళ రామారావుతో తీవ్రంగా అన్నాను.

రామారావుగారూ! జీవితమంటే ఏమిటో ఇప్పుడుగాని పూర్తిగా తెలియటంలేదు. అంతమంది అన్నీ అనుభవించలేరు. జీవితానికి ముద్దు ముచ్చట తీరాలంటే అందరికి సాధ్యమౌతుందా?

"కాని జానకీ....ఇలా ."

"ఇలా వుండిపోవాలని నాకూలేదు. పెండ్లి చేసుకొని మీరు సుఖపడుతున్నారా? కొంతలో కొంతైనా పడుతున్నానంటారు. కష్టపడుతున్నా మీ జీవితాలకు తృప్తివుంది. ఆ కష్టాలు మీకు అప్పుడప్పుడు వచ్చే సుడిగాలులే. జీవితంలో నేను చేసిన పొరపాటల్లా స్వార్థపరురాలను కాకపోవటమే. ఈ వయసులో కళ్ళు తెరుస్తున్నాను. సుఖపడాలనుకుంటున్నాను. తృప్తి పడాలనుకుంటున్నాను ఎక్కడికైనా . . ఎవడితోనైనా .. లేచిపోవాలనుకుంటున్నాను? ఎవరైనా కావచ్చు, మీరైనా కావచ్చు!"

ఇలా అన్న తరువాత నాకు నేనే నవ్వుకున్నాను,

మధు కొన్ని ఆశలకు కట్టుబడ్డవాడు!

రామారావు కొన్ని జీవితాలకు బందీ! పెళ్ళాం - పిల్లలు, అతనికి సుఖపడాలనివున్నా సుఖపడలేక పోతున్నాడు.

రామారావు భయపడ్డున్నాడు. పిరికివాడు. లేచిరావెందుకు నాతో

ఇదంతా ఎందుకు రాస్తున్నానంటే, ఇకనైనా నామీద సానుభూతి చూపిస్తావని.

"సావిత్రీ! కష్టపడుతున్నాను. పిల్లలను పెద్దవాళ్ళను చేస్తున్నాను. అమ్మ కోప్పడ్డా నవ్వుతున్నాను. పిల్లలు మారాంచేసినా బ్రతిమాలుతున్నాను. ఎప్పటిలాగేరోజులు గడుపుతున్నాను. జీవితంమీద ఆశపడటం లేదు, నిరుత్సాహ పడటంలేదు. అయినా పీడకలలా, మీరు కల్పించిన భావాలవల్ల లేచిపోవాలనే కోర్కె కలుగుతూనే వుంది!

ఎన్నడో ఏరోజు జానకి లేచిపోయిందంటే ఆశ్చర్య పడాల్సిన పని లేదు. కాని, ఆరోజెంటూ వస్తుందా అని!—

• • •

